ప్రజాశక్తి

బుధవారం 25 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మలి విడత భూ సమీకరణకు నిర్ణయం

మంత్రివర్గం ఆమోదంతో త్వరలో నోటిఫికేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి నిర్మాణానికి మరోసారి భూసమీకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. మంగళశారం జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ మేరకు రెండో విడత 44 వేల ఎకరాలను వివిధ ప్రాంతాల్లో సమీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని నిర్ణయించినట్టు సమావేశం అనంతరం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 2015లో చేపట్టిన సమీకరణకు ఉన్న నిబంధనల మేరకు సమీకరణ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. దీంతో ఇప్పటి వరకు అధికారిక ప్రకటన లేదని కొంత మంది రైతులు అయోమయం ఉన్నా ప్రభుత్వం నేరుగా మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడంతో మలివిడత సమీకరణకు పచ్చజెండా ఊపినట్టు అయింది. ప్రపంచ స్థాయి సంస్థలను, విద్య, వైద్య, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేయాలనే నిర్ణయం తీసుకుంది. యూనిఫార్ము ప్రేమ్‌వర్కుతో ల్యాండ్ పూలింగ్ చేయాలని తలపెట్టారు. వివాదాలకు తావులేకుండా ల్యాండ్ పూలింగ్ చేయాలనే నిర్ణయంతో పాటు రైతులకు మెరుగైన ప్యాకేజీ అందించే విధంగా నిర్ణయం తీసుకున్నారు.

ప్రధానంగా 2014లో రూపొందించిన భూ సమీకరణ చట్టానికి అనుబంధంగా 2025 భూ సమీకరణ చట్టానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. రెండో విడత భూ సమీకరణకు 44 వేల ఎకరాలకు ప్రతిపాదనలు చేయగా కొంత మంది రైతులు సానుకూలంగా ఉండగా మరికొంత మంది వ్యతిరేకిస్తున్నారు. తాడికొండ, తుళ్లూరు, అమరావతి మండలాల్లో నిర్వహించిన గ్రామసభలో రైతులు పలు సందేహాలు వ్యక్తం చేశారు. అయితే అమరావతి ప్రాంతంలో పెట్టుబడులు రావాలంటే 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమని, నూతన రైల్వే లైను, అంతర్జాతీయ క్రీడానగరం,

▶ 2లో

'ఎమర్జెన్సీ నాడు-నేడు'పై నేడు సదస్సు

హాజరు కానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు

ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లవుతున్న సందర్భంగా బుధవారం సాయంత్రం 5.30 గంటలకు స్థానిక బ్రాడీపేట 2/7లోని సిపిఎం కార్యాలయంలో 'ఎమర్జెన్సీ నాడు-నేడు' అంశంపై జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొదటిసారిగా 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించారని, రాజ్యాంగాన్ని పక్కనబెట్టి, ప్రాథమిక హక్కులు రద్దు చేయబడ్డాయని, ప్రతిపక్ష నేతలను జైళ్లలో నిర్బంధించారని గుర్తు చేశారు. ప్రస్తుతం బిజెపి తప పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తోందని, పార్లమెంట్, రాజ్యాంగబద్ధ సంస్థలైన ఎన్నికల కమిషన్, ఇడి, సిబిఐ వంటి సంస్థలను కేంద్రం తన గుప్పెట్లో పెట్టుకొని నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రశ్నించే వారిని ఊపా చట్టం ద్వారా ఎలాంటి విచారణా లేకుండా ఏళ్ల తరబడి జైళ్లలో నిర్బంధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న సదస్సులో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నకిలీ బంగారంతో రూ.9.20 కోట్లకు టోకరా

కరూర్ వైశ్యాబ్యాంక్ గోల్డ్ అప్రైజర్ అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి

నకిలీ బంగారం అని తెలిసినా దాన్ని అసలు బంగారంగా నమోదు చేసి బ్యాంకుకు రూ.9.20 కోట్లకు టోకరా వేసిన అప్రైజర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై పోలీసులు మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కరూర్ వైశ్యా బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పని చేస్తున్న చుండూరు మదన్ పలువురు నేరస్తులతో చేతులు కలిపాడు. 48 మంది ఖాతాదారుల ద్వారా 147 అకౌంట్లను తెరిపించాడు. వారి వద్ద నకిలీ బంగారాన్ని తీసుకొని అదే అసలు బంగారంగా నమ్మించి రూ.9 కోట్ల 20 లక్షలను బ్యాంకుద్వారా లోన్ల రూపంలో ఇప్పించాడు. దీనిపై బ్యాంకు మేనేజర్ తిరుమలరెడ్డి వెంకట శివప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మదన్ కుమార్‌తోపాటు రాజశేఖర్‌రెడ్డిని నిందితులుగా నిర్ధారించిన పోలీసులు వీరినీ మంగళవారం సాయంత్రం మిద్దె సెంటర్‌లో అరెస్ట్ చేశారు. ఇంకా మరికొంతమందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని, పోలీసులు తెలిపారు. నిందితుల అరెస్టులో ప్రతిభ చూపిన డీఎస్పీ మురళీకృష్ణ. సీఐ వీరాస్వామి, ఎస్ఐ నాయక్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కులదూషణకు పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలి

డిఎస్‌పి కార్యాలయం వద్ద ధర్నాలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

వార్త మెయిన్‌లో

బతికున్న మేనత్తను చంపేసినట్లుగా కట్టుకథ

తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి స్థిరాస్తి కాజేసిన ప్రబుద్ధుడు -12 మందిపై కేసు

- 2 లో

అర్చరీలో షణ్ముఖ వరల్డ్ రికార్డులు

ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎస్ఆర్ఎం విద్యార్థినికి మూడు రజతాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వరల్డ్ ఆర్చరీ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థిని బుద్దె పుణ్ముఖ నాగసాయి రెండు రికార్డులను నెలకొల్పారు. వరుసగా మూడు వేర్వేరు విభాగాల్లో మూడు రజత పతకాలు సాధించారు. ఈ మేరకు వివరాలను వర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీపతి మంగళవారం వెల్లడించారు. అండర్ -21 ఉమెన్స్ అసియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలు సింగపూర్‌లో ఇటీవల జరిగాయని, ఈ పోటీల్లో ఎపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న జాతీయస్థాయి ఆర్చరీ క్రీడాకారిణి షణ్ముఖ నాగసాయి పాల్గొన్నారని తెలిపారు. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ స్టైయిల్, కాంపౌండ్ మిక్స్, కాంపౌండ్ ఉమెన్ టీమ్ విభాగాల్లో షణ్ముఖ వరుసగా మూడు రజత పతకాలను కైవసం చేసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా అండర్- 21 ఉమెన్ టీమ్, మిక్స్ టీమ్ విభాగాల్లో గతంలో నమోదైన స్కోర్ 2076ను 2101 స్కోర్‌తో అధిగమించగా మిక్స్ ఆర్చరీలో గతంలో ఉన్న 1419 స్కోరును అధిగమించి 1420 స్కోరు నమోదు చేయడం ద్వారా రికార్డులు నెలకొల్పినట్లు వివరించారు.

28న తెనాలిలో హక్కుల పరిరక్షణ సదస్సు

సదస్సు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

తెనాలిలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులను పోలీసులు బహిరంగంగా, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అరికాళ్లపై లాఠీలతో దాడి చేసిన అరాచకత్వాన్ని నిలదీస్తూ తెనాలి ఐతానగర్ కమ్యూనిటీ హాల్లో ఈనెల 28న సాయంత్రం నాలుగు గంటలకు మానవ హక్కుల పరిరక్షణ సదస్సును నిర్వహిస్తున్నట్లు దళిత, బహుజన, ప్రజా సంఘాలు తెలిపాయి. ఈ మేరకు కరపత్రాన్ని మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో వివిధ సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎల్ఎ రాష్ట్ర అధ్యక్షులు జి.శాంతకుమార్ మాట్లాడుతూ పోలీసులకు విచారణ చేసే అధికారం తప్ప శిక్షించే అధికారం లేదని, చట్టాన్ని ఉల్లంఘించిన తెనాలి సిఐ రాములు నాయక్, సీఐ రమేష్ బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈఅంశంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన పోలీసులు చట్టాన్ని అతిక్రమించి ముగ్గురు యువకుల్ని లాఠీలు విరిగేటట్లుగా అమానుషంగా కొట్టడం అత్యంత దుర్మార్గమని, దీన్ని జిల్లా ఎస్పీ, రాష్ట్ర హోంమంత్రి సమర్థించడం రాష్ట్ర ప్రభుత్వానికి చట్టాల పట్ల చిత్తశుద్ధి తెలియచేస్తోందని విమర్శించారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ తెనాలి పోలీసులు గంజాయి వ్యాపారాన్ని, రౌడీయిజాన్ని కవల పిల్లలుగా పెంచి పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెనాలిలో జరిగే మానవ హక్కుల పరిరక్షణ సదస్సుకు దళిత, బహుజన, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, మానవతావాదులు ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు ఎన్.నీలాంబరం, బి.సునీల్ కుమార్, చిన్నం డేవిడ్ విలియమ్స్, విసికె జయసుధ, కె.వినయ్, బి.అనిల్, బి.స్టాలిన్‌బాబు, బి.లక్ష్మణరావు, ఎం.ఎ.చిష్టీ, బీఎస్పీ వాసు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మలి విడత భూ సమీకరణకు నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

స్మార్టు ఇండస్ట్రీస్ కోసం 44 వేల ఎకరాలు అవసరం అని అధికారులు చెబుతున్నారు.

రాజధాని అమరావతిలో 2015లో చేసిన భూ సమీకరణ పరిధి 217 చదరపు కిలో మీటర్ల వరకే ఉన్నాయి. నిబంధనల పరిధిని పెంచేందుకు రెండోవిడత భూ సమీకరణ చట్టసవరణకు మంత్రి మండలి ఆమోదంతో త్వరలో అధికారికంగా గ్రామాల వారీగా నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. మలివిడత భూ సమీకరణలపై గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని దాదాపు నాలుగు మండలాల్లోని 20 గ్రామాల్లో భూ సమీకరణ జరగనుంది. రాజధానికి సమీపంలో ఉన్న మండలాల్లో రోడ్డు పక్కన భూములకు అధిక ధరలు ఉండటం, లోపల భూములకు తక్కువ ధరలు ఉండటం వల్ల ఇద్దరికి ఒకే ప్యాకేజి ఎలా అని పలువురు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది రైతులు తమకు కూడా 29 గ్రామాల పరిధిలోనే రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని, కౌలు తక్షణం రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్‌లు తెరపైకి తెచ్చారు. 10 ఏళ్ల క్రితం 29 గ్రామాల నుంచి 30 వేల మంది రైతుల నుంచి తీసుకున్న భూములకు ఇంత వరకు అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇవ్వలేదని ముందు వారి సంగతి చూడండి అని కొంత మంది రైతులు గ్రామసభలో తమ వాదన వినిపించారు.

పొగాకును ఎండబెట్టి గ్రేడ్ చేసుకుని యాప్‌లో నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి- పెదనందిపాడు

మండలంలోని పాలపర్రు, రాజుపాలెం గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులు, ముఖ్యంగా హెచ్‌డి బర్లి పొగాకు నిల్వ చేసుకున్న రైతులు పంటను ఎండబెట్టుకొని, గ్రేడింగ్ చేసుకొని రైతు సేవా కేంద్రాల్లో విఎఎల వద్ద సిఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుని, సిడబ్ల్యూసి గోడౌన్ గుంటూరుకు తీసుకెళ్లాలని సూచించారు. అన్నదాత సుఖీభవ ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతులు రైతు సేవా కేంద్రాల దగ్గర ఈకేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. పెదనందిపాడు, కాకుమాను మండలాల పొగాకు రైతుల సౌకర్యార్థం కాకుమాను మండలంలో సిడబ్ల్యూసి గోడౌన్‌ను రెండు మూడ్రోజుల్లో ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చెరుకూరి సత్యనారాయణ, విఎఎ పవన్ పాల్గొన్నారు.

పరిశీలకులతో ఎమ్మెల్యే సమావేశం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపి సంస్థాగత ఎన్నికల కమిటీ నియామక పరిశీలకులతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం సమావేశమయ్యారు. ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, సాతులూరి కుమార్, షేక్ షరీఫ్, కనుమూరి అనంతలక్ష్మిలతో సంస్థాగత ఎన్నికలపై ఎమ్మెల్యే సమీక్షించారు. సమావేశంలో నాయకులు మక్కపాటి రామచంద్రరావు, పూజల వెంకట కోటయ్య, జాన్‌బాబు, ఆళ్ల అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, దరువూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బతికున్న మేనత్తను చంపేసినట్లుగా కట్టుకథ

తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి స్థిరాస్తి కాజేసిన ప్రబుద్ధుడు -12 మందిపై కేసు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బ్రతికున్న మేనత్తనే మతి చెందినట్లుగా సష్టించాడు ఓ ప్రబుద్ధుడు. ఆమె ఆస్తిని విక్రయించే క్రమంలో భూహక్కుదారులు బసవ పూర్ణకుమారి రంగప్రవేశం చేయడంతో మేనల్లుడిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ మేరకు తెనాలి తాలూకా పోలీసులు తెలిపిన కథనం మేరకు తెనాలి మండల పరిధిలో బుర్రిపాలెం గ్రామానికి చెందిన గాజుల బసవ పూర్ణకుమారి కి చెందిన రెండు ఎకరాల మాగాని, 17 సెంట్ల ఇంటి స్థలాన్ని కాజేయడానికి సొంత మేనల్లుడు గొల్లపల్లి నరేష్ తండ్రి సత్యనారాయణతో కలిసి పథకం పన్నాడు. తన మేనత్త బసవ పూర్ణకుమారి 2020లో మతిచెందినట్లు, అంతకుముందే తన భర్త సత్యనారాయణ మరణించినట్లు తప్పుడు మరణ ధ్రువపత్రాలను సష్టించి కుటుంబ సభ్యులను బురిడి కొట్టించినట్లు తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ వివరాలు వెల్లడించారు. హక్కు విడుదల దస్తావేజులు ద్వారా రిజిస్ట్రేషన్ సష్టించిన తండ్రి కొడుకులు పూర్ణ కుమారికి చెందిన రెండెకరాల మాగాణి రూ. 25 లక్షలకు హైదరాబాదుకు చెందిన వ్యక్తులకు తనఖా రిజిస్ట్రేషన్ చేసినట్లు వెల్లడించారు. అంతే కాకుండా తమ 17 సెంట్లు ఇంటి స్థలాన్ని మూడు భాగాలుగా దుగ్గిరాల, తెనాలి పట్టణ ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు దొంగ రిజిస్ట్రేషన్ చేసి విక్రయించినట్లు బసవ పూర్ణకుమారి పిర్యాదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో దాదాపుగా 12 మంది ముద్దాయిలపై కేసు నమోదు చేశామన్నారు.

పచ్చిరొట్ట ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శేకూరు, వీరనాయకునిపాలెంలో మంగళవారం పొలం పిలుస్తోందని కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులకు పచ్చిరొట్ట ఎరువుల ఆవశ్యకతను వివరించారు. విత్తనాలు ఎదబెట్టే ప్రక్రియను వివరించారు.అన్నదాత సుఖీభవ పథకానికి ఈకెవైసి పెండింగ్ ఉన్న రైతులు తప్పనిసరిగా చేయించుకోవాలని, అందరూ పంటల బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.

డయేరియాపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ దుర్గా ప్రసాద్

శుభ్రత లేకుంటే డయేరియా ప్రబలే అవకాశం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వర్ష కాలం నేపథ్యంలో రోగాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతనూ పాటించాలని ప్రత్తిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు దుర్గాప్రసాద్ సూచించారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని బివి ఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు డయేరియాపై మంగళవారం అవగాహన కల్పించారు. వర్ష కాలంలో డయేరియా ప్రబలే అవకాశం ఎక్కువని, బయట తినుబండారాలు తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదని చెప్పారు. ఇంట్లో వండిన వేడివేడి ఆహార పదార్థాలనే తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం మంచిదని తెలిపారు. ఎవరికైనా విరోచనాలు, వాంతులు, జ్వరం అనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కె.పద్మ, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పన్ను సకాలంలో చెల్లిస్తే వడ్డీ మినహాయింపు

ప్రజాశక్తి- నరసరావుపేట : పట్టణ పరిధిలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికిగాను చెల్లించవలసిన ఆస్తి పన్నులను వెంటనే చెల్లించాలని, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ మినహాయింపు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ జస్వంత్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ లోపు పన్ను చెల్లించి వడ్డీ మినహాయింపు పొందాలని కోరారు. ఖాళీ స్థలం, నీటి పన్ను బకాయిలను కూడా ఈనెల 30వ తారీకు లోపు చెల్లించి వడ్డీ మినహాయింపు పొందాలని పేర్కొన్నారు. గడువు లోపు బకాయి పన్ను చెల్లించని ఎడల పన్ను బకాయిలపై జూలై ఒకటో తేదీ నుండి వంద రూపాయలకు రెండు రూపాయలు చొప్పున రెండు శాతం వడ్డీతో కలిపి పన్ను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తెలంగాణ యువకుడు మృతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువకుడు మృతి చెందాడు. మంగళవారం జరిగిన ఘటనపై వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా నెల్లికలు తండాకు చెందిన జటావత్ దత్తునాయక్ (30) ద్విచక్ర వాహనంపై మాచర్ల వచ్చి తిరిగి నెల్లికలు తండాకు వెళ్తుండగా ఎకోనాంపేట అడ్డరోడ్డు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో దత్తు నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విజయపురిసౌత్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

జీవాలకు సకాలంలో టీకాలు వేయించాలి

ప్రజాశక్తి - పెదకాకాని

జీవాలకు సకాలంలో టీకాలు వేయించాలని నంబూరు పశు వైద్య అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎస్.గుణధీర్ మంగళవారం సూచించారు. గొర్రెల్లో వచ్చే నీలి నాలుక వ్యాధి (బ్లూ టంగ్) మొదటి దశలో గుర్తించకపోతే వైరస్ బారిన పడిన గొర్రె నుండి మరిన్ని గొర్రెలకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని, పోషణ దారులు గొర్రెల గిట్టల పైన నరం వాయడం, మూతి ఎర్రబారటం, వంటివి మొదటి దశలో గుర్తిస్తే నష్టపోకుండా ఉండవచ్చని చెప్పారు. మూడేళ్లలోపు పశువులలో వర్షాకాలంలో గొంతువాపు వ్యాధిన పడే అవకాశం ఎక్కువన్నారు. హెచ్ఎస్ వ్యాక్సిన్ వేయిస్తే వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చునన్నారు. ప్రజలకు తానెప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.

గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విత్తన దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న వ్యవసాయాధికారులు

గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలు విక్రయించినా కొనుగోలు చేసినా సాగు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మస్తానమ్మ హెచ్చరించారు. నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.శాంతిలో కలిసి నరసరావుపేట పట్టణంలో విత్తన దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. విత్తన దుకాణాలలో వాస్తవ విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్, విత్తన విక్రయ బిల్లు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ పి.మస్తానమ్మ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విత్తనాలు, ఎరువుల డీలర్ల దుకాణాలు తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిషేధిత గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలను పూర్తిగా నిషేధించడం జరిగిందని నిషేధిత గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలు కలిగి ఉన్నా, విక్రయించినా, సాగు చేపట్టినా, ముద్రణ ధరకు మించి విక్రయించినా విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన దుకాణదారులు రైతులకు లాట్ నంబర్ సహా రాసి బిల్లు ఇవ్వాలని, రైతులు పంట కాలం పూర్తయ్యే వరకూ బిల్లును, ఖాళీ సంచులను భద్రపరుచుకోవాలని సూచించారు. గ్రామాలలో రాత్రి వేళల్లో లూజు ప్రతి విత్తనాలు అనధికారికంగా విక్రయిస్తుంటే ఆ సమాచారం సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. నిషేధిత, అనధికార లూజు విత్తనాలను కొనుగోలు చేయకుండా గ్రామ వ్యవసాయ సిబ్బంది రైతులను అప్రమత్తం చేయాలన్నారు. రైతులు గుర్తింపు పొందిన అధీకత డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. కాలం చెల్లిన మందులను,విత్తనాలను దుకాణాల్లో ఎట్టి పరిస్థితులలో ఉంచరాదన్నారు. ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలలో వివరాలు పొందుపరచాలన్నారు. ధరల పట్టిక,స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని సూచించారు. అనుమతి లేని వాటిని రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్‌లు లేకుండా గ్రామాలలో ఎవరైనా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. గ్లైసిల్ బిటి పత్తి సాగు అత్యంత ప్రమాదకరమని, గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలు సాగు చేస్తే గడ్డి నివారణ తప్పుతుందని, పెట్టుబడులు తగ్గుతాయని దళారులు నేరుగా రైతుల వద్దకెళ్లి మోసం చేస్తారని అన్నారు. గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలు వల్ల భూసారం పూర్తిగా దెబ్బతిని కొన్నాళ్లకు నేల పూర్తిగా గుల్లబారి సాగుకు పనికిరాకుండా పోతుందని, తద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ ఆనంద్

పేదల ఇళ్ల నిర్మాణంలో మోసం చేసిన కాంట్రాక్టర్ అరెస్ట్

ప్రజాశక్తి తెనాలి

జగనన్న కాలనీలలో గృహ నిర్మాణం పేరిట లబ్ధిదారులను మోసం చేసిన కాంట్రాక్టర్ ను రూరల్ పోలీ సులు మంగళవారం అరెస్టు చేశారు. ఎస్సై కె.ఆనంద్ వెల్లడించిన వివరాల ప్రకారం మండలంలోని పెదరావూరు, బుర్రి పాలెం, నేలపాడు గ్రామాలలో పేదలకు నివేశన స్థలాలు జగనన్న కాలనీల పేరిట కేటాయించారు. లబ్ధిదారులకు హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రూ. 1.80 లక్షల చొప్పున గహ నిర్మాణానికి మంజూరు చేశారు. ఆ క్రమంలో ఎస్‌జీ బిల్డింగ్ వర్క్స్ పేరిట పట్టణ మారిస్‌పేట 24వ వార్డు శాంతినగర్‌కి చెందిన కాంట్రాక్టర్ కమ్ ఏజెంట్ ఎం. పున్నారావు తాను తక్కువ ఖర్చులో సకాలంలో ఇళ్లు కట్టిస్తానని సుమారు 175 మంది లబ్దిదారులను నమ్మించి, లబ్ధిదా రులకు ప్రభుత్వము నుంచి వచ్చిన నగదును, దానితోపాటు లబ్ధిదారుల నుంచి కొంత మొత్తాన్ని వసూలు చేశాడు. కొద్దిపాటి పనులు మాత్రమే చేసి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చాడు. బాధితులు పోలీసులను ఆశ్రయించగా రూరల్ పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ మూడు కేసుల్లో ఇప్పటి వరకు 58 మంది బాధితులను విచారించి పున్నారావును మంగళవారం అరెస్ట్ చేశామని, ఇలానే పేదలను మోసం చేసిన మరో ఏడుగురు కాంట్రాక్టర్లపై త్వరలో చర్యలు తీసుకోనున్నట్టు రూరల్ ఎస్ఐ కె. ఆనంద్ తెలిపారు.

కళాకారుడు ఫకీర్ ప్రసాద్ కన్నుమూత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి ప్రాంతానికి చెందిన ప్రముఖ కళాకా రుడు కొండమూది ప్రసాద్(71) సోమ వారం మృతి చెందారు. ఫకీర్ ప్రసాద్‌గా అనేక నాటకాల్లో గుర్తింపు పొందిన కొండమూది హఠాన్మరణానికి పలువురు పట్టణ కళాకారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత 45 ఏళ్లగా తెనాలి శ్రీ విజయలక్ష్మి శ్రీనివాసమండలి దీపాల సుబ్రహ్మణ్యం గ్రూపులో కళాకారుడిగా గుర్తింపు లభించింది. తిరుపతమ్మ, సాయిబాబా, కన్యకా పరమేశ్వరి, స్వామి అయ్యప్ప, బాలనాగమ్మ నాటకాల ద్వారా ఎంతో మంది అభిమానాన్ని చొరగొన్న ఫకీరు ప్రసాద్ మరణం కళారంగానికి తీరనిలోటని శ్రీ విజయ లక్ష్మి శ్రీనివాస్ నాట్యమండలి మండలి ఆర్గనైజర్ దీపాల తారక సాయినాథ్ విచారం వ్యక్తం చేశారు.

ఫకీర్ ప్రసాద్ (ఫైల్ ఫోటో)

పాస్‌పోర్టు పోయినది

పాశం సుధీర్‌కుమార్ అను నేను ది.21.06.2025వ తేదిన నా స్వగ్రామమైన నాదెండ్ల నుండి గుంటూరు వెళ్తుండగా **V5174409** నంబరు గల నా యొక్క ఒరిజినల్ పాస్పోర్టు మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు దయచేసి తెలియపరచగలరు.
పాశం సుధీర్ కుమార్, తండ్రి: శ్రీనివాసరావు, డోర్ నెం. 3-63ఎ, నాదెండ్ల గ్రామము, డిటో పోస్టు & మండలం, పల్నాడు జిల్లా. సెల్ నెం. 9182609377.

CHANGE OF NAME

I, **KUCHIPUDI MERCY GRACE** (Old Name) W/o **KUCHIPUDI LUDHIYA RAO**, R/o D.No. 1-119C, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District. A.P.,

I have changed my name as **KUNCHAKARLA MERCY GRACE** (New Name) W/o **KUCHIPUDI LUDHIYA RAO.**

Here after my name is known as **KUNCHAKARLA MERCY GRACE W/o KUCHIPUDI LUDHIYA RAO.**

CHANGE OF NAME & ADDRESS

I DEVANSH NAIK BHOSLE (Old Name) S/O BHOSLE HEERA NAIK resident of 4th Block, D.No. - 446, Rajiv Gruha Kalpa, Mangalagiri, Guntur Dist, Andhra Pradesh, do here by publicly inform that I have changed my name as **BHOSLE DHONU RIDHAAN NAIK S/o Bhosle Heera Naik** (new name). Here after my name is known as **BHOSLE DHONU RIDHAAN NAIK S/O BHOSLE HEERA NAIK** and my mother name is **SHAIK RAZIYA SULTANA.**

జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు : చిల్లపల్లి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర రాజకీయాలలో జగన్మోహన్ రెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మంగళగిరి జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏపీ ఎమ్మెస్ ఐడిసి చైర్మన్ శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలోని యువత విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును కోల్పోయారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంజాయి రహిత రాష్ట్రంగా పరిపాలన కొనసాగిస్తామన్న మాటను కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ లు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు.పల్నాడు పర్యటనలో జగన్మోహన్ రెడ్డి కారు క్రింద పడిన వైసిపి కార్యకర్తని మానవతా దృక్పథంతో కాపాడే ప్రయత్నం చేయకుండా ఉన్మాదంగా పక్కకు లాగి పర్యటన కొనసాగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎం టి ఎం సి ఉపాధ్యక్షులు షేక్ కైరుల్లా, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ ఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి తెనాలి : పేకాట శిబి రంపై పోలీ సులు దాడి చేశారు. త్రి టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులో పేకాడుతున్న సమాచారంతో దాడి చేశారు. 11 మంది జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 23,300 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలంగా గుంటూరుజిల్లా, తాడేపల్లి మండలం, డోర్ నెం. 4-43/ఎ, ఇప్పటం గ్రామ కాపురస్తులు లేటు శంకరశెట్టి రామకోటయ్య గారి కుమారుడు శంకరశెట్టి రంగావెంకటకొండల రాయుడు గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా... ది. 12-10-2023వ తేదీన మా క్లయింట్ తల్లి గారైన శంకరశెట్టి నాగేశ్వరమ్మ స్త్రీ నిధి ద్వారా సంక్రమించిన దిగువ షెడ్యూలు ఆస్తిని మా క్లయింటు పేరున రిజిష్టరు వీలునామా నెం. 408/2023 బుక్ 3 వ్రాసి ది. 2-12-2023 తేదీన పరమ పదించినారు. నాటి నుండి సదరు ఆస్తి మా క్లయింటుకు సర్వహక్కులతో సంక్రమించి వున్నదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. సదరు ఆస్తి మా క్లయింటుకు చెందుట ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోగా ఈ క్రింది వారికి తెలుపగలరు. గడువు పిదప వచ్చిన అభ్యంతరాలు స్వీకరించబడవు.

షెడ్యూలు :- గుంటూరు డి. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ ఏరియా మంగళగిరి సబ్ డి. ఇలాకా తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన ఇప్పటం గ్రామ తాలూకు డి.నెం.167-3 య.8.00 సెంట్లు మింజుమలె య.0.41 సెంట్ల శేరీ మెరక భూమికి హద్దులు :
తూర్పు : గాజుల సాంబశివరావు, గాజుల వెంకటేశ్వరరావు గార్ల భూమి హద్దు
దక్షిణం : వీరంకి పోతురాజు, వీరంకి సాంబయ్య గార్ల భూమి హద్దు
పడమర : తిరుమలశెట్టి రాజ్యలక్ష్మి గారి భూమి హద్దు
ఉత్తరం : సర్కారు డొంక హద్దు

ఇట్లు
కొమ్మా రమేష్,
ఎల్.ఇ.వి. భారతి,
అడ్వకేట్స్,
3వ లైన్, గుంటూరువారితోట, గుంటూరు.
సెల్ : 94406 13392.

ప్రకటన

మహారాజశ్రీ తెనాలి మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
ఓ.ఎస్.నెం.876/2022

బిట్వీన్
కొడాలి అనీల్‌కుమార్ ..... వాది
ఎదిరి
పెమ్మసాని కుమార్ రాజా ..... ప్రతివాది

నోటీసు టు డిఫెండెంట్ (ప్రతివాది)
పెమ్మసాని కుమార్ రాజా, S/o మల్లిఖార్జునరావు డోర్ నెం.4-69, గాంధీబొమ్మ వీధి, బుర్రిపాలెం గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా

పై నెంబరు దావాలో మీకు శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఎన్ని పర్యాయములు నోటీసులు బత్తా కట్టినాను మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును తెలియపరచ వలసినదిగా పై కోర్టు వారు ఆర్డర్ వేసిన పిమ్మట ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు ఈ నోటీసును ఇవ్వడమైనది. సదరు నోటీసు ప్రకారము ది.30-06-2025 ఉదయం 10.30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా : 30-06-2025
తెనాలి
తేది:24-06-2025

ఇట్లు
మండలపు వేణుగోపాలరావు
వాది తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ : 98482 51024

IN THE COURT OF THE CHIEF AT METROPOLITAN MAGISTRATE, VIJAYAWADA C.C. 2743/2023

Between :
M/s ShaLalchand Mukesh Kumar,
a proprietary concern, rep. by its Prop; Mukesh Kumar Lal Chand S/o Lal Chand, Vijayawada - 520001 .... Complainant
Vs
Yalavarthi Dileep Chowdary, s/o Krishna Rao, D.No. 7-50, Kuchipudi - 522313, Guntur District. ... Accused

పై నెంబరు కంప్లయింట్ మీపై నెగోషిబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్ట్ క్రింద దాఖలు చేయగా, సదరు కంప్లెయింట్‌లో Accused అయిన మీకు, సదరు కంప్లయింట్‌పై ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల ది.17-7-2025 ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వులతో)

విజయవాడ.
ది. 20-6-2025

Beeram Subba Rao,
Advocate for Complainant

यूनियन बैंक Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) మెస్సర్స్ సాయి వెంకట రామ ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్, డోర్ నెం.3-165, జి.టి రోడ్డు, ఎడ్లపాడు గ్రామం మరియు మండలం, గుంటూరు-522233. **2) మెస్సర్స్ సాయి వెంకట రామ ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్,** మేనేజింగ్ పార్టనర్: శ్రీ పంగులూరి పెదబాబు, డోర్ నెం.3-165, జి.టి రోడ్డు, ఎడ్లపాడు గ్రామం మరియు మండలం, గుంటూరు-522233. **3) మెస్సర్స్ సాయి వెంకట రామ ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్,** పార్టనర్: శ్రీ పంగులూరి సుబ్బారావు డోర్ నెం.3-165, జి.టి రోడ్డు, ఎడ్లపాడు గ్రామం మరియు మండలం, గుంటూరు-522233. **4) మెస్సర్స్ సాయి వెంకట రామ ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్,** పార్టనర్: శ్రీ పోపూరి అప్పారావు, డోర్ నెం.3-165, జి.టి రోడ్డు, ఎడ్లపాడు గ్రామం మరియు మండలం, గుంటూరు-522233. **5) శ్రీ పంగులూరి పెదబాబు,** తండ్రి: రామచంద్రయ్య, డి.నెం.3-460/1, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **6) శ్రీ పంగులూరి సుబ్బా రావు,** తండ్రి: కోటయ్య, డి.నెం.1-730, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **7) శ్రీమతి పంగులూరి స్వప్న కుమారి,** భర్త: పెదబాబు, డి.నెం.3-460/1, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **8) శ్రీమతి మాదినేని ఉదయ లక్ష్మి,** భర్త: లింగయ్య చౌదరి, డి.నెం.3-460/1, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **9) శ్రీమతి పదర్తి పద్మలత,** భర్త: ప్రసాద్, డి.నెం.9-225, జాకీర్ హుస్సేన్ వీధి, నెహ్రూ నగర్, కృష్ణ మహల్ సెంటర్, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు-522616. **10) శ్రీమతి దావులూరి సుధా రాణి,** భర్త: శ్రీహరి బాబు, డి.నెం.4ఈ2, గణపతి లేఅవుట్, కృష్ణమ్మాళ్ వీధి నెం.1, కుప్పకోనన్‌పుదూర్, కోయంబత్తూర్, తమిళనాడు-641038. **11) శ్రీ పోపూరి అప్పారావు,** తండ్రి: వెంకట సుబ్బయ్య, డి.నెం. 7-41, ఎన్.టి.ఆర్ సెంటర్ దగ్గర, ప్రభుత్వ ఆసుపత్రి బజార్, ఎడ్లపాడు, గుంటూరు-522233.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ సాయి వెంకట రామ ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-06-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.29-08-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-06-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

ఆస్తి-1: పార్ట్-1: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎడ్లపాడు గ్రామపంచాయతీ & గ్రామం, డి.నెం.374/ఏ1 లో ఎకరా 1.38 సెంట్ల గ్రామీణ పారిశ్రామిక భూమి మరియు భవనం శ్రీ పోపూరి అప్పారావు గారి పేరున కలదు. హద్దులు **తూర్పు:** ఎన్.ఎస్.పి బోదే కాలువ, **దక్షిణం:** మద్దుల సాంబశివరావు తదితరుల భూమి, **పడమర:** కాకుమాను సుబ్బారావు తదితరుల భూమి, **ఉత్తరం:** నూతలపాటి సుబ్బారావు తదితరుల భూమి. **పార్ట్-2:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎడ్లపాడు గ్రామపంచాయతీ & గ్రామం, డి.నెం.374/బి, 374/సి లో ఎకరా 0.66 సెంట్ల గ్రామీణ పారిశ్రామిక భూమి మరియు భవనం శ్రీ పంగులూరి పెదబాబు గారి పేరున కలదు. హద్దులు **తూర్పు:** జి.టి రోడ్డు మార్జిన్, **దక్షిణం:** పంగులూరి రామచంద్రయ్య భూమి, **పడమర:** పంగులూరి రామచంద్రయ్య భూమి, **ఉత్తరం:** పోపూరి అప్పారావు భూమి. **పార్ట్-3:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్ జిల్లా, ఎడ్లపాడు గ్రామపంచాయతీ & గ్రామం, డి.నెం.374/డి1, 374/ఈ (రీ సర్వే.నెం.374/ఈ1), 374/డి1, 372, 373/2, 374/డి (రీ సర్వే.నెం.374/డి1) లో ఎకరా 1.85 1/2 సెంట్ల గ్రామీణ పారిశ్రామిక భూమి మరియు ఏసిసి రూఫ్ గోడౌన్స్ శ్రీ పంగులూరి రామచంద్రయ్య గారి పేరున కలదు. తదనంతరం శ్రీ పంగులూరి రామచంద్రయ్య మరియు ఆయన భార్య శ్రీమతి పంగులూరి ఈశ్వరమ్మ మరణంతో వారి చట్టరిత్యా వారసులు (1.శ్రీ పంగులూరి పెదబాబు వారి కుమారుడిగా, మరియు 2. శ్రీమతి మాదినేని ఉదయ లక్ష్మి, భర్త: లింగయ్య చౌదరి, 3. శ్రీమతి పదర్తి పద్మలత, భర్త: ప్రసాద్, 4. శ్రీమతి దావులూరి సుధా రాణి, భర్త: శ్రీహరి బాబు వారి కుమార్తెలుగా) యజమానులుగా మారారు మరియు వారికి కట్టుబడి ఉన్నారు: హద్దులు **తూర్పు:** గ్రాండ్ ట్రంక్ రోడ్డు పరిమితి, **దక్షిణం:** మాడం ఆంజనేయులుకు చెందిన భూమి, **పడమర:** రెమిశెట్టి సుబ్బారావుకు చెందిన భూమి, **ఉత్తరం:** పంగులూరి పెదబాబుకు చెందిన భూమి. గూగుల్ కోఆర్డినేట్స్: 16.174638, 80.231713

ఆస్తి-2: చిలకలూరి పేట మున్సిపల్ పరిధి, చిలకలూరి పేట, పురుషోత్తపట్నం గ్రామం, బ్లాక్ నెం.3, డి.నెం.131/జి, దగ్గరి డోర్.నెం.3-460 లో ఎకరా 0-11 సెంట్లు లేదా 532 చ.గ.లు లేదా 448 చ.మీ.ల నివాస భూమి మరియు ఆర్.సి.సి రూఫ్ గ్రౌండ్ & మొదటి అంతస్తు నివాస భవనం శ్రీ పంగులూరి పెదబాబు, తండ్రి: రామచంద్రయ్య మరియు భార్య శ్రీమతి పంగులూరి స్వప్న కుమారి గారి పేరున కలదు. హద్దులు: **తూర్పు:** గడగొట్టు వెంకట సుబ్బయ్య ఆస్తి-81 1/2 లింకులు, **దక్షిణం:** పెరవల్లి సాంబయ్య ఆస్తి-135 లింకులు, **పడమర:** సర్కారు బజార్-81 1/2 లింకులు, **ఉత్తరం:** సంగిశెట్టి బసవయ్య ఆస్తి-135 లింకులు. గూగుల్ కోఆర్డినేట్స్: 16.096291, 80.162093

తేది: 16-06-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పాత భవనాల నుండి ప్రమాద ఘంటికలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వానాకాలం నేపధ్యంలో నాన్నుడు వర్షాలు, కొన్ని సందర్భాల్లో భారీ వానలతోపాటు తుపానులూ వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో పాత భవనాలు, బలహీనంగా ఉన్న గోడలు కూలితే జరిగే నష్టాలు ఎలా ఉంటాయో అంచనాలు వేయలేం. గతంలో స్థానిక కుమ్మర కాలనీలో వర్షాల వల్ల గోడ కూలి ఒకరు చనిపోయారు. కోమరవల్లిపాడులో ఓ హాస్పిటల్ వద్ద గోడ కూలి మహిళ చనిపోయారు. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకునీ సీజన్‌లోనైనా పాత భవనాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలనే హెచ్చరికలు వస్తున్నాయి. సాధారణంగా ఈ అంశానికి సంబంధించి మున్సిపాల్టీ అధికారులు అప్రమత్తం చేస్తుంటారు. అయితే ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పైగా పాత భవనాల జాబితాలో ఎక్కువగా ప్రభుత్వ కార్యాలయాలే ఉండడం గమనార్హం.

ఈ జాబితాలో సామాన్యుల నివాసాలతోపాటు ప్రజలు నిత్యం వచ్చివెళ్లే ఆర్‌టిసి, విద్యుత్, రిజిస్ట్రేషన్ తదితర కార్యాలయాలున్నాయి. బస్టాండ్‌లో స్లాబ్ కుండి వర్షమొచ్చినప్పుడు కారుతోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో దంతెలు దెబ్బతిని ఎప్పుడు పడిపోతాయో అర్థం కావడం లేదు. విద్యుత్ కార్యాలయం శ్లాబు పెచ్చులూడుతోంది. వానలప్పుడు పలు ఫైళ్ల తడిసిన సందర్భాలూ విద్యుత్ కార్యాలయంలో ఉన్నాయి. తహశీల్దార్ కార్యాలయంలో విద్యుత్ వైర్లు సరిగా లేవు. శ్లాబ్ పెచ్చులూడుతోంది. కొన్ని వార్డుల్లో 1945-50 సంవత్సరాల్లో నిర్మించిన భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కొన్నింటిలో ప్రజలూ నివాసం ఉంటున్నారు. వీటిపై పట్టణ ప్రణాళిక విభాగం, అగ్నిమా పక శాఖ, రోడ్లు భవనాల శాఖ వారికి, పోలీస్ శాఖ అప్రమత్తం చేయాల్సి ఉన్నా ఆయా శాఖల మధ్య సమన్వయలోపంతో స్పష్టంగా కనిపిస్తోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాకుండా ముందుగానే మేల్కోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాగన్నపాలెంలోని 65 ఏళ్లనాటి భవనం

లోక్ అదాలత్‌లో ఇచ్చే అవార్డు అంతిమ తీర్పు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాజీ మార్గమే రాజమార్గమని లోక్ అదాలత్‌లో ఇచ్చే అవార్డు అంతిమ తీర్పు అని సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికారి కమిటీ చైర్మన్ వి.విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో సత్తెనపల్లి న్యాయస్థానాల పరిధిలోని పోలీసు అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వచ్చే నెల 5వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని చెప్పారు. తొలుత సత్తెనపల్లిలో ఉన్న న్యాయమూర్తులు మరియు ఎస్‌హెచ్‌ఒలతో గుంటూరు జిల్లా 2వ అదనపు జిల్లా జడ్జి నాగరాజు, గుంటూరు జిల్లా న్యాయసేవాధికార కమిటీ కార్యదర్శి, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జియాఉద్దీన్ వర్చువల్‌గా లోక్ అదాలత్‌పై సమీక్షించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.ప్రియదర్శిని, 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జె.సుజన్ కుమార్, ఆయా పోలీసుస్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు పాల్గొన్నారు.

పోలీసులతో సమీక్షిస్తున్న న్యాయమూర్తులు

నీరులేకే గృహ నిర్మాణం వెనుకంజ

దీనిపై కలెక్టర్‌కు నివేదిస్తాం : పీడీ రవీంద్ర

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని గృహ నిర్మాణ లే అవుట్లలో బోర్లు పని చేయకపోవటం వల్ల ఏర్పడిన నీటి సమస్యను గుర్తించినట్లు ఆ శాఖ పీడీ బివి రవీంద్ర తెలిపారు. స్థానిక అధికారులతో కలిసి పలు లే అవుట్లను మంగళవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ నీటి సమస్య పరిష్కారం కోసం పల్నాడు జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాల విషయంలో సమస్యలుంటే ఎప్పటికప్పుడు గృహ నిర్మాణ శాఖాధికార్లకు తెలపాలని సూచించారు. నిబంధనలకు లోబడి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. పట్టణంలో 21 లేఅవుట్లలో 4180 ఇళ్లు మంజూరవగా 900 ఇళ్లు పూర్తయ్యాయని, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. పరిశీలనలో డిఇ బాలాజీనాయక్, ఎఇ ఎస్.మరియదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమోషన్ల తర్వాతే బదిలీలు

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

సమస్యలపై సచివాలయ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సచివాలయ కార్యదర్శుల సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబుకు మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు జాబ్‌చార్ట్‌ను వెంటనే ప్రకటించాలని, ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్రమోషన్స్ ఇచ్చిన తరువాతనే బదిలీలు చేపట్టాలని కోరారు. 9 నెలల పెండింగ్ అరియర్స్ తక్షణమే విడుదల చేయాలన్నారు. రేషనలైజేషన్‌కు ముందే ఉద్యోగులకు క్లారిటీ ఇవ్వాలని, వార్డు టు వార్డు బదిలీలు చేపట్టాలని, సమస్యలపై తక్షణమే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్ డిఎలు, నోషనల్ ఇంక్రిమెంట్స్ వెంటనే ఇవ్వాలని, సచివాలయ శాఖకు చట్టబద్ధతను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యు.బాలశౌరి, లిల్లీపుష్ప, బద్రిలాల్ నాయక్, చంద్రకాంత్, రఫీ, అమర్, శ్రీను, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణ కోసం 9న సార్వత్రిక సమ్మె

ప్రజాశక్తి - యడ్లపాడు

కార్మికులు, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం 9న జరిగే సమ్మెలో ఆశాలు భాగస్వామ్యం కావాలని ఆశా వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన యడ్లపాడులోని పిహెచ్‌సిలో ఆశాల సమావేశంలో కె.బుజ్జి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. శివకుమారి మాట్లాడుతూ కార్మికులు బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లుగా మార్చిందని, ఇవి అమలైతే కార్మికులు బానిసలుగా మారతారని ఆందోళన వెలిబుచ్చారు. కనీసం యూనియన్ పెట్టుకునే వీలైనా ఉండదని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వారి అనుయాయులను పెట్టుకోవడానికి ఇప్పటికే పని చేస్తున్న ఆశాలపై వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ చర్యలు మానుకోవాలని కోరారు. అనంతరం యూనియన్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.నాగలక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఎం.మల్లేశ్వరి, పి.సుశీల, ప్రధాన కార్యదర్శిగా కె.బుజ్జి, సహాయ కార్యదర్శిగా వేళంగినిదేవి ఎన్నికయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న శివకుమారి

ఎన్ఇసి విద్యార్థికి ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ (ఐసిఎఐఎంఎస్‌డి)-2025 ఉత్తమ ప్రతిభ అవార్డును స్థానిక నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన తెల్ల సాయిప్రతాప్ అందుకున్నట్లు వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా సాయిప్రతాప్‌కు కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మంగళవారం సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ బొల్లా ఝాన్సీ, డాక్టర్ మహమ్మద్ జానీ, డాక్టర్ ఎస్వీఎన్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవాలని, ఇందుకు రైతులను ప్రోత్సహించాలని పెదకూరపాడు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి ఎన్.సురేష్ కోరారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో ఉద్యానవన సిబ్బంది సమావేశం మంగళవారం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు, మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడం, పండ్ల, పూల తోటల పెంపకం, కూరగాయల సాగు, ఇతర పథకాలను వివరించారు. ఈ అంశాలను రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.

లూజు విత్తనాలు అమ్మితే చెప్పండి

దుకాణాల్లో అధికారుల తనిఖీ - కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలని హెచ్చరిక

సత్తెనపల్లిలో తనిఖీ చేస్తున్న ఏవో సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి హెచ్చరించారు. సత్తెనపల్లి పట్టణంలోని విత్తన దుకాణాలు, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో ఆయన మంగళవారం తనిఖీలు చేశారు. ఎవరైనా గ్లైఫోసేట్ బి.టి. (హెర్బిసైడ్ టోలరెంట్) ప్రత్తి విత్తనాలు ప్యాకెట్లు లేదా విడిగా కంపెనీ పేరు లేకుండా అమ్మితే కొనొద్దని రైతులకు సూచించారు. అమ్మే వారి సమాచారం వ్యవసాయ అధికారులకు తెలపాలన్నారు. విత్తన దుకాణదారులు ప్రతి ఒక్కరూ విత్తన ధరల పట్టిక, రోజువారి విత్తన నిల్వలు వివరాలు ప్రతి షాపు వద్ద ప్రదర్శించాలని ఆదేశించారు.. విత్తన అమ్మకాల బిల్లులను రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. లైసెన్స్ ఉన్న డీలర్ నుండే విత్తనాలు కొనాలనిన విత్తన డీలర్లు అధీకృత కంపెనీ నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అధిక ధరలకు అమ్మినా, అనుమతులు లేని విత్తనాలు విక్రయించినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. షాపు లేదా డీలర్ పేరు మీద బిల్లు లేకుండా విత్తనాలు వస్తే వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని విత్తన షాపులను వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు, మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. స్టాక్ నిల్వలను, స్టాక్ రిజిస్టర్ ఇన్వాయిస్, బిల్ పుస్తకాలు పరిశీలించారు. అనధికార గ్లైసిల్ బీటీ ప్రతి విత్తనాలు విక్రయిస్తే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు లాట్ నెంబర్ రాసి బిల్లు ఇవ్వాలని, రసీదులను, విత్తన ఖాళీ సంచులను రైతులు పంట సీజన్ పూర్తి అయ్యేవరకు దాచుకోవాలని సూచించారు. గ్రామాలలో రాత్రి వేళల్లో లూజు ప్రతి విత్తనాలు అనధికారికంగా విక్రయాలు చేస్తున్నట్లు తెలిస్తే సమాచారాన్ని వ్యవసాయ శాఖాధికారులకు ఇవ్వాలన్నారు.

వినుకొండలో దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

9న సార్వత్రిక సమ్మెకు సర్వత్రా మద్దతు

సమ్మె నోటీసులు అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

మంగళగిరిలో సమ్మె నోటీసులు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జులై 9న జరిగే సార్వత్రిక జరిగే సమ్మె నోటీసును మంగళవారం ఏఐటీయూసీ, సిఐటియు, ఏఐఎఫ్టియు న్యూ, వైయస్సార్ టి యు సి నాయకులు మంగళగిరిలోని సికే హై స్కూల్ హెచ్ఎం ను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. పట్నంలోని అన్ని స్కూల్స్, బ్యాంకులకు, కళాశాలకు నోటీసులు అందజేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వారు తెలిపారు. జులై 9వ తేదీన స్వచ్ఛందంగా పాఠశాలలు, బ్యాంకులు కళాశాలల మూసివేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, నాయకులు నవీన్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, ఏఐఎఫ్టీయూ నాయకులు కే కోటేశ్వరావు, వైయస్సార్ టి యు సి నాయకులు ఆర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

9న సమ్మెకు గిగ్ వర్కర్స్ యూనియన్ మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

దేశ వ్యాప్తంగా కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెలో గిగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర నాయకులు బి.జగన్ పిలుపునిచ్చారు. ఆలిండియా గిగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమావేశం సిఐటియు గుంటూరు నగర కార్యాలయంలో ఎస్.బ్రహ్మయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బి.జగన్ మాట్లాడుతూ గిగ్ వర్కర్స్‌కు కనీస ఆదాయం, ఉద్యోగ భద్రత, రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ జరిగే దేశవ్యాప్త సమ్మెలో గిగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గిగ్ వర్కర్స్‌కు ఎటువంటి కార్మిక చట్టాలు అమలు కావట్లేదని, కనీస భద్రత కూడా లేదన్నారు. గిగ్ వర్కర్స్ సామాన్య సేవల రంగంలో అగ్రభాగంలో ఉన్నారని, ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించని కారణంగా నిరుద్యోగ సైన్యం ఉన్నత చదువులు చదివిన వారు అధిక సంఖ్యలో గిగ్ వర్కర్స్‌గా చేరుతున్నారన్నారు. వీరి రక్షణ కోసం ప్రభుత్వాలు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ మారుతున్న కాలంలో అధిక సంఖ్యలో చేరుతున్న గిగ్ వర్కర్స్ కు సమగ్ర చట్టం లేని కారణంగా ఎక్కువ చోట్ల భౌతిక దాడులు జరుగుతున్నాయని అన్నారు. గతంలో విశాఖపట్నంలో, ఇటీవల గుంటూరులో ఇటువంటి ఘటనలు జరిగాయన్నారు. కావున కర్ణాటక, రాజస్థాన్ తరహా గిగ్ వర్కర్స్‌కు రక్షణ కోసం ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో బి.ఉదయ్, రానా, నరసింహారావు, విజయ్, సతీష్, రామారావు, వాల్మీకి, ఉమామహేశ్వరరావు, వరప్రసాద్, మరియబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు జగన్

లక్ష్మీనరసింహస్వామి మ్యాజిక్ వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు వివి జవహర్లాల్ అన్నారు. మంగళవారం మంగళగిరి సీఐ టీయూ కార్యాలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి మ్యూజిక్ వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జవహర్లాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన రవాణా చట్టం వలన రానున్న రోజుల్లో రవాణారంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారని అన్నారు. ఆటో కార్మికులపై రోజురోజుకు పోలీసులు వేధింపులు పెరిగిపోతున్నాయని అన్నారు. రవాణా రంగ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆటో రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికయింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి మ్యూజిక్ వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా జి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా వి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ విజయ వర్ధన్, కార్యదర్శిగా డి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఎన్ ఆనంద్ కుమార్, బి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఆర్ హనుమంతరావు ఎన్నికయ్యారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

ఎమ్మెల్యే గళ్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యావ్యవస్థలో కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెస్తున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు 24వ డివిజన్ అంకమ్మ నగర్ లోని అంగన్వాడి స్కూల్ లో ఇండక్షన్ స్టవ్‌లు వంట కిట్ లను పంపిణి చేసారు. తొలుత ప్రీ స్కూల్ విద్యను ముగించుకొని వెళ్తున్న బాలలకు వినూత్నంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ను జరుపుకొని సర్టిఫికెట్లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి అందజేశారు. మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ స్కూళ్లలో గ్యాస్ కొరతను అధిగమించేందుకు ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్), ఇతర సామాగ్రినిని అందిస్తున్నదని, ఇందులో భాగంగా నియోజక వర్గంలోని 150 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 10వేలు విలువ చేసే వంట సామాగ్రిని అందచేశారు. ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, సరోజినీ, మేరీ, కార్పొరేటర్ అడకా పద్మావతి, రాజీవ్ ఆనంద్, చెంబేటి మణికుమారి, లామ్ నవమి, ముత్తినేని రాజేష్, షేక్ బాబు, బుడే, తుమ్మల నాగేశ్వరావు, పఠాన్ ఇమ్రాన్, సైదా, సాల్మన్ రాజు, యాకోబు, మొవ్వా వేణుబాబు, గుర్రం ప్రసాద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పశ్చిమ సమన్వయకర్తగా అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్తగా మాజీ మంత్రి అంబటి రాంబాబును పార్టీ అధినేత వైఎస్ జగన్ నియమించారు. ఈమేరకు మంగళవారం ఆదేశాలు ఇచ్చారు. గత ఎన్నికల ముందు చిలకలూరిపేట సమన్వయకర్తగా ఉన్న విడదల రజనిని గుంటూరు పశ్చిమ సమన్వయకర్తగా నియమించారు. 2024 ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించారు. ఆమె గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి 52 వేల ఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి గళ్ళా మాధవిపై ఓడిపోయారు. ఆ తరువాత ఆమె తిరిగి చిలకలూరిపేట సమన్వయకర్తగా నియమించారు. చిలకలూరిపేటలో పోటీ చేసిన అప్పటి కావటి మనోహర్ నాయుడును ఇటీవల పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుతం గుంటూరు పశ్చిమ స్థానంలో ఎవ్వరూ సమన్వయకర్త లేకపోవడంతో అంబటిని నియమించారు. అయితే ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డికి అనుకూలమైన వ్యక్తిని సమన్వయ కర్తగా నియమించుకునేందుకు ప్రయత్నించినా పార్టీ అధిష్టానం ఇందుకు సమ్మతించలేదు. సామాజిక సమీకరణల నేపథ్యంలో అంబటికి అవకాశం ఇచ్చారు. 2014 నుంచి 2024 వరకు అంబటి రాంబాబు సత్తెనపల్లి నియోజకవర్గం సమన్వయకర్తగా ఉన్నారు. 2014లో మాజీ మంత్రి కోడెల శివప్రసాదరావుపై పోటీ చేసి ఓడిపోయారు. 2019లో కోడెలపై భారీ మెజార్టీతో గెలుపొందారు. 2024లో టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణపై పోటీ చేసి అంబటి ఓడిపోయారు. ఆ తరువాత అంబటిని వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా నియమించింది. సత్తెనపల్లికి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిని నియమించారు.

దోమలతో సంక్రమించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక కొత్తపేట దొడ్డపనేని ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో మలేరియా మాసోత్సవాలపై అవగాహన కల్పించారు. నీటి నిల్వలు ఉన్నచోట దోమలు గుడ్లు పెట్టి తమ సంతతిని పెంచుకోవటం ద్వారా వివిధ రకాలైన వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక తెలిపారు. ముఖ్యంగా ఇంటి లోపల ఇంటి బయట నీటి నిలువలు తొలగించుకోవడం ద్వారా వ్యాధులకు గురికాకుండా ఉండవచ్చునని తెలిపారు. సబ్ యూనిట్ అధికారి ఎస్ ఉమాకాంత్, అందె బాలచంద్రమౌళి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర రాఘవయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. స్వప్న, ఎస్ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి , దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపలి జడ్‌పిహెచ్ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ కళ్ళం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు ఇద్దరికి ట్రిపుల్ ఐటీలో సీట్లు దక్కాయి. తాడేపల్లికి చెందిన డోకిపర్తి నవ్యశ్రీకి ఇడుపులపాయ ఐఐటీలో, పట్టణానికి చెందిన మరో విద్యార్థిని షేక్ అనీషా కు శ్రీకాకుళం ఐఐటీలో సీట్లు లభించాయి. వీరు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు, ఇంజనీరింగ్ విద్య నాలుగు సంవత్సరాలు, రెండు సంవత్సరాలు క్యాంపస్ లోని ఉద్యోగాలు పొందే అర్హత కూడా ప్రభుత్వమే చూపిస్తుంది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

తాగునీటి కోసం రాజధాని గ్రామం మందడంలో ధర్నా

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని గ్రామం మందడంలో తాగునీటి కోసం పేదలు, మహిళలు మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ, అసెంబ్లీ, సచివాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మందడం పేదలు మంచినీళ్లు అందక తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా.. అని ప్రశ్నించారు. మంగళవారం ఒకవైపు సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరుగుతుంటే మరోవైపు సచివాలయానికి అనుకొని ఉన్న మందడం గ్రామంలో మంచినీటి కోసం పేదలు రోడ్డు మీదకు రావా ల్సిన దుస్థితి ఏర్పడటం సిగ్గుచేటన్నారు. 'మంచినీళ్లు ఇవ్వండి మహా ప్రభో.. అంటూ రాజధాని మహిళలు గత్యంతరం లేక పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాకు దిగాల్సిన పరిస్థితిని పాలకులు కల్పించడం శోచనీయమని అన్నారు. గతంలో పలుమార్లు అధికారులకు అర్జీలు అందజేసినప్పటికీ మంచినీటి సమస్య పరిష్కరించకుండా సిఆర్‌డిఎ, పంచాయతీ అధికారులు ఒకరిపై ఒకరు సాకులు చెప్పడం పేదల పట్ల ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. మందడం దళితవాడలో గత 30 సంవత్సరాల క్రితం వేసిన పైపుల నుండి మంచి నీరుకు బదులు మురికి నీరు వస్తోందని పేదలు గగ్గోలు పెడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని రవి ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణానదికి ఆనుకొని ఉన్న మందడంలో మంచినీళ్ల కోసం పేదలు రోడ్డు మీదకు రావలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అధికార యంత్రాంగం తక్షణం స్పందించి యుద్ధ ప్రాతిపదికన మంచినీరు సక్రమంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి షేక్ సుభాని మాట్లాడుతూ, తక్షణమే వాటర్ ట్యాంక్‌ల ద్వారా కాలనీకి మంచినీరు సరఫరా చేస్తామని, పైపు లైన్ల ద్వారా సక్రమంగా అన్ని ఇళ్లకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నా విరమిం చారు. ధర్నాలో గడ్డం హృదయమ్మ, పోలేటి చుక్కమ్మ, సిహెచ్ చిట్టితల్లి, గడ్డం యశోద, బేతపూడి ఎల్లమంద, కిషోర్, గడ్డం కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు షేక్ జానీ, గడ్డం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి షేక్ సుభానితో మాట్లాడుతున్న ఎం రవి

క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే, ఇతరులు

రాష్ట్ర మంత్రులను కలిసి ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం వెలగపూడి సచివాలయంలో పలువురు రాష్ట్ర మంత్రులను మర్యాద పూర్వకంగా కలిశారు. క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని మరమ్మతు పనుల గురించి వివరించారు. అనంతరం రోడ్లు భవన నిర్మాణాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని కలిసి కోటప్పకొండ దేవస్థానం ఘాట్ రోడ్ మరమ్మతుల గురించి వివరించారు. కోటప్పకొండ వద్ద ఉన్న ఎన్ఎస్‌పి కాలువ మరమ్మతుల పనుల గురించి నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడును కలిసి వివరించారు. ఆయా సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించి మంత్రులకు సమస్యలపై వినతిపత్రాలను అందించారు. డిప్యూటీ డైరెక్టర్ వెంకటాచలంను కలిసి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను సైబర్ సెక్యూరిటీలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు పులిమి రామిరెడ్డి, కొల్లిబ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, జాగర్లమూడి హనుమంతరావు ఉన్నారు.

లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందివ్వాలి

ప్రజాశక్తి - మాచర్ల

లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందివ్వాలి రేషన్ డీలర్లను తహశీల్దార్ కిరణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పట్టణ, మండల పరిధిలోని రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా, లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ అందేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ప్రతి నెల మొదటి తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీని ఇవ్వాలని, ఈకెవైసి నమోదు చేసి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

'ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి కారుకుడు జగన్'

ప్రజాశక్తి - మాచర్ల

పరామర్శ పర్యటన పేరుతో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి కారుకుడుగా జగన్‌రెడ్డి నిలిచాడని మాచర్ల మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. మంగళ వారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో దుష్ట పరిపాలనతో అరాచక శక్తులను పోషించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు రాష్ట్రంలో సుపరిపాలనను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాడని ఆరోపించారు. ఎన్నికల్లో ఓడిపోయిన జగన్ ఎప్పుడు బయటకు వచ్చిన విధ్వంసమేనని, పొదలిలో అరాచక శక్తులతో విధ్వంసం సష్టించాడని, అది అందరూ చూశారన్నారు. రెంటపాళ్ళ పర్యటనలో అంబులెన్స్‌కు దారివ్వకపోవడం వల్ల మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడన్నారు. చంద్రబాబునాయుడు సమర్థవంతమైన పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, సమావేశంలో దేశంపార్టీ నాయకులు తిక్కాకొండలు, దుర్భాకుల ప్రసాదరావు, గాజుల చిన్న వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ పరీక్షకు 56 మంది హాజరు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 6 నుండి 9వ తరగతి వరకు మిగులు సీట్ల భర్తీకి మంగళవారం పాఠశాలలో పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పుల్లా పద్మజ తెలిపారు. ఈ పరీక్షకు 64 మంది విద్యార్థులకు గాను 56 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆమె తెలిపారు.

స్వచ్ఛత ఆధారంగా గ్రామాలకు ర్యాంకులు : కలెక్టర్

వర్క్షాపులో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్, హౌస్‌హోల్డ్ అసెస్‌మెంట్, పబ్లిక్ ప్లేసెస్,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్స్, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ, సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లపై సర్వే నిర్వహించి గ్రామాలకు ర్యాంకింగ్స్ ఇస్తామని కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ "స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025" వర్క్ షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి ఏఎంఎస్ కేంద్ర బందాలు గ్రామాలు సందర్శించి స్వచ్ఛతపై సర్వే నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 పై పంచాయతీ రాజ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. నేటి నుంచి జిల్లాలోని ప్రతి పంచాయతీ కార్యదర్శి డిప్యూటి ఎంపిడిఓలు గ్రామాల్లో ఉండి పారిశుధ్య నిర్వహణలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల డిఎల్ డిఓలు ఎం.వెంకటరెడ్డి, రాజగోపాల్, గబ్రు నాయక్, నరసరావుపేట డిఎల్.పిఓ లక్ష్మణరావు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ రాజా నాయక్, డిఈ ఏడుకొండలు పాల్గొన్నారు.

చీపురుపట్టి చెత్తను తొలగిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

స్టేడియంలో శుభ్రం చేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో మంగళవారం నిర్వ హించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని స్టేడియంలో పరిసరాలను శుభ్రం చేశారు. స్టేడియం ప్రాంగణంలోని గడ్డిని పిచ్చి మొక్కలను తొలగించారు కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి పలువురు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -దుర్గి

దుర్గి మండలంలో ఐదుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి బెంజిమెన్ మంగళ వారం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 2024- 25 సంవత్సరం మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో శ్రీ కోటా సైదయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓబులేసునిపల్లె గ్రామానికి చెందిన చెప్పాల నవ్య అత్యుత్తమంగా 590/600 మార్కులు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. అదే పాఠశాలకు చదువు తున్న మరో ముగ్గురు విద్యార్థి నులు గుమ్మతి భవ్యశ్రీ, పల్లెదివ్య మల్లి, కర్నాటిస్పందన, వరుసగా సెకండ్, థర్డ్, ఫోర్త్ ర్యాంకు సంపాదించారు. స్థానిక దుర్గి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన మరో విద్యార్థి ముటుకూరు గ్రామానికి చెందిన గోపవరపు హర్షభార్గవ్ అత్యధిక మార్కులు సాధించాడని ఎంఈఓ బెంజిమెన్ తెలిపారు. వీరి ప్రతిభను గుర్తించి ట్రిబుల్ ఐటీకి ఎంపిక చేసిందన్నారు. ప్రధానోపా ధ్యాయులు జె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ బాలస్వామి, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు సుందరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదివిన ఇద్దరు విద్యార్థులు నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం. సుందరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో పోతిరెడ్డి శ్రీలక్ష్మి (584), తమ్మిశెట్టి వెంకట కళ్యాణ్ (581) లు ఇటీవల విడుదల అయిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించి, నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికవ్వడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, ఏ. మధుకుమార్, ఎన్. నాగప్రసాద్, ఎన్. నాగేశ్వరరావు, కెవి. సుబ్బారెడ్డి, ఎమ్మెస్. నాగేశ్వర రావు, బి. జోనాథన్, ఎం. కృష్ణ, సిహెచ్. కోటేశ్వరరావు, పి. వెంకటాచార్యులు, గ్రామ పెద్దలు అభినందించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటి కి ఎంపికైనట్లు ఎంఇఓ డి.బ్రహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో సంతగుడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు, రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు, గోగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇరువురు, వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని ఆయన అన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రవి నాయక్

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు మండలంలో ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కేజీబీవీ పాఠశాలల నుండి నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటి కాలేజీలలో సీట్లు సాధించినట్లు ఎంఈఓ-2 రామ తులసి మంగళవారం తెలిపారు. ఇనిమెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎ రాజ్యలక్ష్మి ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటిలో విద్యార్థి సిహెచ్ పవన్ ఒంగోలు ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు.ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని డి దివ్యశ్రీ లక్ష్మీ ప్రసన్న ఒంగోలు ట్రిపుల్ ఐటీ లో కేజీబీవీ విద్యార్థిని ఎ శ్రీలక్ష్మి ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. విద్యార్థులను ఇనిమెళ్ళ ప్రధానోపాధ్యాయురాలు ఎన్ నాగలక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుల్లా పద్మజ, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ లు అభినందించారు.

ధాన్యం బకాయిలను తక్షణమే చెల్లించాలి : వైసిపి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రైతులు అమ్మిన ధాన్యానికి ప్రభుత్వం ఇప్పటివరకు రూపాయి కూడా చెల్లించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మే 9 నుంచి ధాన్యం బకాయిలు చెల్లింపులు పైసా కూడా ఇవ్వలేదని రబీ రైతులకు ఇంకా కొన్ని కోట్ల రూపాయలు వరకు ధాన్యం డబ్బులు చెల్లించాల్సి ఉంది అన్నారు. రబీ ధాన్యాన్ని అమ్మిన కూటమి ప్రభుత్వం సొమ్ము చెల్లించక పోవడంతో రైతులు రోడ్డున పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లు వద్ద రైతులు వినతి పత్రాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకోవట్లేదని అన్నారు. రబీ పంట డబ్బులు తక్షణం చెల్లించకపోతే రైతులు ఖరీఫ్ సాగు చేయడం కష్టమని రైతులు విసిగి క్రాఫ్ట్ హాలిడే ప్రకటిస్తే ఆహార సంక్షోభ వస్తుందని తెలిపారు. తక్షణం రైతులకు చెల్లించవలసిన బకాయిలను ప్రభుత్వం చెల్లించి ఇచ్చినటువంటి మాట ప్రకారం 48 గంటల కావస్తున్న ఇప్పటివరకు రైతులకు డబ్బు వేయకపోవడం దురదష్టమని తక్షిణం రైతులకు రబీ పంటకు సంబంధించిడబ్బులు తమ ఖాతాలో జమ చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం రైతుల సమస్యను పరిష్కారం చేసి కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.

మరియమ్మ విజయం పట్ల హర్షం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్టాకిన పసుమర్రు గ్రామానికి చెందిన టువంటి పి.మరియమ్మ అనే మహిళ వినియోగదారుల కోర్టులో విజయం సాధించిన విషయాన్ని ప్రజాశక్తి పేపర్లో యూనియన్ బ్యాంకుకు గుంటూరు జిల్లా కన్స్యూమర్ కోర్టు జరిమానా అనే వార్తకు స్పందించిన పల్నాడు జిల్లా విని యోగదారుల సంఘం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుమర్రు గ్రామానికి చెందిన వంటి పచ్చికర్ల మరియమ్మ అనే మహిళకు పసుమర్రు యూనియన్ బ్యాంకులో ఆమె ఖాతా నుంచి రూ 16,500 లను వేరే ఖాతకు ఈమె అనుమతి లేకుండా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. కాగా ఆమెకు తెలియకుండా ఆమె సొమ్ము వేరొకరి ఖాతాకు యూనియన్ బ్యాంకు సిబ్బంది ట్రాన్స్‌ఫర్ చేశారని తెలుసుకున్న ఆమె బ్యాంకింగ్ అమ్బుడ్స్‌మెన్‌ను కలవడం, ఈ విషయాన్ని న్యాయవాది గుదే రవితేజ ద్వారా వినియోగదారుల కోర్టులో కూడా ఫిర్యాదు చేయడం అభినంద నీయమ న్నారు. కోర్టు తీర్పును గౌరవిస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. మరియమ్మను, న్యాయవాది గుదే. రవితేజను వినియోగ దారుల సంఘం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యు లు డాక్టర్ విద్యాసాగర్, రవి నాయక్, బేబీ విక్రమ్, గాలయ్య అభినందించారు.

పిహెచ్‌సిలో డిఎంహెచ్ఓ తనిఖీ

ప్రజాశక్తి - యడ్లపాడు : పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి మంగళవారం యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ ల్యాబ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆరోగ్య సేవల గురించి చికిత్స పొందుతున్న రోగులను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో కాన్పుల వివరాలు, చిన్నారులకు అందుతున్న వ్యాధి నిరోధక టీకాల పురోగతి, గర్భిణికు అందుతున్న ఆరోగ్య సేవల గురించి, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఎన్‌సిడిసిడి సర్వే పురోగతి గురించి వైద్యాధికారి డాక్టర్ భరద్వాజను అడిగి తెలుసుకున్నారు.

ఉర్దూ స్కూల్లో పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణం వరవకట్టలోని ఆజాద్ ఉర్దూ పాఠశాలలో మంగళవారం ఓవైసీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, బ్యాగులు, పుస్తకాల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా వన్ టౌన్ సిఐ ఎంవి. చరణ్, ఎస్సై వంశీకృష్ణ హాజరై అందజేశారు.

కాటూరి శిల్పశాలకు మరో అరుదైన గౌరవం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రాచీన కళల్లో ఒకటైన స్కల్ప్చర్ ఆర్ట్ గ్యాలరీని తెనాలిలో చూడటం ఆనందంగా ఉందని తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ అన్నారు. మంగళవారం తెనాలి కంచర్లపాలెంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు, రవి చంద్ర లకు సబ్ కలెక్టర్ సంజనా సింహ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రంతో పాటు బంగారు పథకాన్ని అందజేసారు. మే 2న దేశ ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న అమరావతి పునః ప్రారంభోత్సవ సభలో ప్రదర్శించిన అమరావతి భారీ పెడస్టల్ కు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 లో స్థానం దక్కించుకోవడం రాష్ట్రానికే గర్వకారణమని తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ అన్నారు. కాటూరి శిల్పశాలలో రూపొందించిన వివిధ రకాల శిల్పాలు, ఆధునిక త్రిడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందించిన విగ్రహాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని కితాబిచ్చారు. ఇటువంటి ప్రాచీన స్కల్ప్చర్ ఆర్ట్ గ్యాలరీ తెనాలి ప్రాచీనతని మరింత ఇనుమడింపజేస్తోందన్నారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీ యువతలో కళపై ఆసక్తిని పెంచడమే కాకుండా ఆర్ట్ ను వత్తిగా ఎంచుకునే వారికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. అమరావతి అక్షరాలతో రూపొందించిన భారీ ఇనుప పెడస్టల్ విగ్రహానికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లభించడం ఆనందగా ఉందని, సంస్థ పంపించిన ధ్రువపత్రం, బంగారు పథకాన్ని సబ్ కలెక్టర్ చేతులమీదుగా అందుకోవడం గర్వంగా ఉందని కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఫైన్ ఆర్ట్స్ కళాకారుడు కాటూరి రవిచంద్ర మాట్లాడుతూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, అలాగే అమెరికన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు కూడా ఈ పెడస్టల్ శిల్పానికి తమ రికార్డుల్లో స్థానం కల్పించినట్లు తెలిపారు.

కాటూరి వెంకటేశ్వరరావుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రాన్ని అందజేస్తున్న సబ్ కలెక్టర్ సంజనసింహ

పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్ల ఆరోగ్య పరిరక్షణ కోసం నగరపాలకసంస్థ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. వీరికి ఈఎస్ఐ, ఈపీఎఫ్ వంటి సౌకర్యాలు వున్నందున నగరపాలకసంస్థ పూర్తిస్థాయిలో కార్మికులకు సంబంధించిన ఇబ్బందులు ఇతరత్రా సేవ అందించేందుకుగాను థర్డ్ పార్టీ అగ్రిమెంట్ చేసుకుని ఒక ప్రైవేటు ఏజెన్సీతో టై అప్ అయింది. ఈక్రమంలో ఈఎస్ఐ (కార్మిక రాజ్యబీమా) వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు కళావేదికలో మూడోదశ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కార్మికులకు గుండె, చర్మ సంబంధిత వ్యాధులతోపాటు సాధారణ వ్యాధులకు సంబంధించి ఈఎస్ఐ హాస్పటల్, కామినేని హాస్పటల్ వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని ఎంటీఎంసీ కమిషనర్ ఎస్.అలీంబాషా, అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు సందర్శించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

రాష్ట్ర మాధ్యమిక సర్వ శిక్ష అభియాన్ సంచాలకులు పార్వతి

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కిట్స్ ఉన్న గదిని మంగళవారం రాష్ట్ర మాధ్యమిక సర్వ శిక్ష అభియాన్ సంచాలకులు పార్వతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కషి చేస్తుందని, దీనిలో భాగంగా విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తుందని, పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా అవసరం అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇప్పటికే నూరు శాతం పుస్తకాలు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. వాటి పర్యవేక్షణ సిఆర్పి లకు అప్పగించడం జరిగింది అన్నారు. వారి వెంట మండల విద్య శాఖ అధికారులు ముద్దన శ్రీనివాసరావు, పోపూరి జాకబ్ లు ఉన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులకు అనేక సూచనలు తెలిపారు. పాఠశాల పూర్వపు విద్యార్థులు పాఠశాల బలోపేతానికి తమ వంతు సహాయ సహకారాలు అందించటం హర్షనీయమన్నారు.

కిట్స్ నిల్వ ఉంచిన గదిని పరిశీలిస్తున్న సర్వ శిక్ష అభియాన్ సంచాలకులు పార్వతి

203వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 203వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో దేరంగుల రమణమ్మ, డీసువర్ణకుమారి, ఎం శారద, వై రమాదేవి, ఉప్పు కాసమ్మ లు కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1939 నుండి సుమారు 55 సంవత్సరములు కార్మికుల తాతలు, తండ్రులు, మేము ఏ సీ సీ కంపెనీ యాజమాన్యానికి కొన్ని వేల కోట్ల రూపాయలు సంపాదనకు తమ జీవితాలు దారపోశామని తెలిపారు. చివరకు యాజమాన్యం 1990లో ఏర్పాటు చేసిన ఏజెంట్ చేతిలో మోసపోయామని చెప్పారు. అసలు యజమాని ఏ సీ సీ వారితో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి కార్మికులకు రావలసిన నష్టపరిహారాన్ని ఇప్పించాలి అని కోరారు. కార్యక్రమంలో %ఎ% సాంబశివరావు, ఎం ఆశీర్వాదం, బి సూర్యప్రకాశరావు, యహషువా, డీ నాగేశ్వరరావు, ఎం గురవయ్య, షైక్ బాషా, పిచ్చయ్య, షైక్ సుభాని మరియు మహిళలు పాల్గొన్నారు.

డ్రైయినేజీలో చెత్తాచెదారం ఉండటానికి వీల్లేదు

కమిషనర్ ఆలిం బాష

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని డ్రైనేజీలో ఎక్కడ కూడా చెత్తాచెదారం ఉండటానికి వీల్లేదని ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ భాష సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం తాడేపల్లి పట్టణంలోని న్యూ రాజరాజేశ్వరి నగర్, సి ఎస్ ఆర్ కళ్యాణమండపం రోడ్ లోని డ్రైనేజీ వ్యవస్థను ఆయన పరిశీలించారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున అపార్ట్మెంట్లు నిర్మాణాలు జరుగుతున్నాయి. మురుగు పోవటానికి దారి లేక అపార్ట్మెంట్ సముదాయాల మధ్య పెద్ద ఎత్తున మురుగు నిలబడి జరుగుతుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ ప్రాంతంలో అంటు రోగాలు ప్రజలే అవకాశం ఉంది. మురుగుపారుదలు లేకపోవడంతో దోమలు పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో వద్ధి అవుతున్నాయి అని అపార్ట్మెంట్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేపథ్యంలో మాజీ ఎంపీ మధు నేతత్వంలో స్థానిక సిపిఎం నాయకత్వం ఈ ప్రాంతంలో పర్యటించి మురుగు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. ఎక్కడికి అక్కడ ఎస్టీపీలు ఏర్పాటు చేసి శాశ్వత మురుగు నివారణ చర్యలు చేపట్టాలని కోరింది. ఈ క్రమంలో కమిషనర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బైపాస్ రోడ్డు ప్రాంతంలో అపార్ట్మెంట్ల మధ్య మురుగు సక్రమంగా సాగే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, తగినంత మంది పరిశుద్ధ సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా ఆయన అధికారుల నాదేశించారు. మురుక్కాలవల్లో లార్వా పేరుకు పోవటాన్ని గమనించారు. వెంటనే ఫినాయిల్, ఎం బి ఆయిల్ స్ప్రే చేయించాలని చెప్పారు. అనంతరం నులకపేటలోని అన్న క్యాంటీన్ సందర్శించారు. ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.

మెరిట్ విద్యార్థికి చేయూత

ప్రజాశక్తి - చేబ్రోలు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు లో పదవ తరగతి చదివిన పి తేజ 2025 పరీక్ష ఫలితాల్లో 474 మార్కులు సాధించాడు. ఈ విద్యార్థి కి రాజీవ్ గాంధీ టెక్నాలజికల్ యూనివర్సిటీ ఒంగోలు క్యాంపస్ ట్రిబుల్ ఐటీకి ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు తెలియజేశారు. ఓపెన్ మెరిట్ లో ట్రిబుల్ ఐటీ కోర్సు ఒంగోలు లో ఆరు సంవత్సరాలు ఉచితంగా ఇంజనీరింగ్ చదివే అవకాశం సంపాదించినందుకు ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం తేజను మంగళవారం అభినందించారు . కృష్ణాజిల్లా నాగాయలంక గ్రామానికి చెందిన పచ్చు తేజ కుటుంబం జీవనానికి కూలి పనులే ఆధారం . తల్లి నాగాయలంకలో రోడ్డు ప్రక్కన పండ్లు అమ్ముకుని జీవనము సాగిస్తూ , ఆమెకున్న ఇద్దరు కుమారులను తేజ మరియు కార్తీక్ ను నారా కోడూరు హాస్టల్లో చేర్చినది . నారాకోడూరు గ్రామంలో క్రిస్టియన్ మిషన్ సర్వీస్ (సి ఎం ఎస్) అనాథ ఆశ్రమంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఆశ్రయం పొంది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలతో పాటు ట్రిబుల్ ఐటీ లో తేజ సీటు సంపాదించాడు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు రూ.20వేలు, ప్రధానోపాధ్యాయులు రూ.5వేలు, విద్యార్థికి అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

విద్యార్థులను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు శోభాదేవి

సత్తా చాటిన జడ్‌పి హైస్కూల్ విద్యార్థినులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. వీరు ఇరువురు ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఇదే పాఠశాలలో చదివారు. చలువాది ప్రగతి పదో తరగతిలో 574 మార్కులు, కోడూరు మణి కీర్తన 570 మార్కులు సాధించారు. ప్రగతికి ఇడుపులపాయలో, మణికీర్తనకు ఒంగోలులో సీటు లభించినది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శోభాదేవి ఇరువురు విద్యార్థినులను మంగళవారం ఘనంగా సత్కరించారు.

పంటల నమోదు చేసుకోండి

ప్రజాశక్తి - దుగ్గిరాల : రైతులు. కౌలు రైతులందరూ తప్పనిసరిగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంటలను బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు సలహానిచ్చారు. మండలంలోని ఈ మనీ గ్రామంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. కామన్ సర్వీస్ సెంటర్లో ఎకరాకు 800 రూపాయలు బీమా చేయించు కోవాలన్నారు కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపు లేటి శ్రీనివాసరావు ఎంపీటీసీ పసుపులేటి సాయి చైతన్య ౖతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర : ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన పథకాన్ని ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారంకొల్లిపర మండలంలోని అన్నవరం, హనుమనుపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్య క్రమం నిర్వహించారు. మండల వ్యవ సాయ అధికారి ఎన్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సంద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. రైతులు ఆదర్శ రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

కమలారామ్‌ని సత్కరిస్తున్న మిత్రులు, శ్రేయోభిలాషులు

అభ్యుదయ కవి కమలారామ్‌కి సత్కారం

ప్రజాశక్తి - వినుకొండ

ఇటీవల హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో' కళా రత్న అవార్డు' మరియు ఏలూరులో జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల్లో 'కవిరత్న అవార్డు', విజయవాడలో జరిగిన తెలుగు వెలుగు సాహితీ జాతీయ వేదిక వారి కార్యక్రమంలో 'నంది అవార్డు' అందుకొన్న వినుకొండ పట్టణానికి చెందిన కవి కమలారామ్‌ని పట్టణానికి చెందిన వివిధ సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు, వారి శ్రేయోభిలాషులు సత్కరించారు. పలువురు మాట్లాడుతూ సులభమైన తేట తెలుగులో సామాన్యులను సైతం రంజింప చేసే విధంగా రచనలు చేయడం కమలారామ్‌కే చెల్లింది అన్నారు. క్లుప్తమైన కవితలతో గంభీరమైన భావాన్ని అందించడం కమలా రామ్ సొంతమని, అనేక కవిత లు, సినీ గేయాలు సైతం రచించిన వినుకొండ వ్యక్తిగా, మంచి స్నేహశీలిగా పేరుపొంసవన్నారు. తదుపరి కమలారామ్‌ని దుశాలువలు, పూలతోను సత్కరించి అభినందించారు. తన సాహిత్యాన్ని ఆదరించిన పాఠకులకు, వినుకొండ ప్రజలకు మరియు అభినందించిన, సత్కరించిన వారికి కమలారామ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగవతుల రవికుమార్, గాలి శ్రీనివాసరావు, మంత్రి రాజు సత్యనారాయణ,గజవల్లి నాగ పవన్ కుమార్, జి.మాధవరావు, చింతలచెరువు రఘు, దేవలపల్లి శేఖర్, భవనాసి సాంబశివరావు,కంచర్ల వీరభద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్ షర్మిల గుంటూరు రాక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి బుధవారం జిల్లాకు రానున్నారు. బాపట్ల జిల్లా నుంచి ఆమె గుంటూరులోని కాంగ్రెస్ కార్యాలయానికి వస్తారు. కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి తెలిపారు. ఈ సందర్భంగా షర్మిల పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. షర్మిలకు పెద్ద ఎత్తున స్వాగత సన్నాహాలు చేసి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ యొక్క బలోపేతం ప్రజా వ్యతిరేక విధానాల మీద పోరాటంపై చర్చించనున్నట్టు తెలిపారు. షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిలకా విజయ్‌కుమార్ కోరారు. జిల్లాలో పార్టీ బలోపేతంతో పాటు అధికార ప్రతిపక్షాల కుట్రలను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజల్లో బలమైన పార్టీగా కాంగ్రెస్ ఎలా ఎదగాలో దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు ఈ విస్తృత స్థాయి సమావేశానికి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు మరియు మండలాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కర్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

27న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా ఉపాధి కార్యాలయం, సమర్ధనం సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉదయం 9.30 గంటలకు స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డి.దుర్గాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు పరిసర యువతీ, యువకులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 30 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని యువత కోసం ఉద్యోగావకాశాలు కల్పిస్తాయన్నారు. 18 -35 సంవత్సరాల వయసు కలిగిన, 10వ తరగతి, డిగ్రీ, పీజీ విద్యార్హత కలిగిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు విద్యార్హతల సర్టిఫికెట్లు జిరాక్స్, రెజ్యూమ్, ఆధార్ జిరాక్స్‌తో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావచ్చన్నారు. అదనపు వివరాల కోసం 6364867800 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పోలీసు అధికారులు, కళాశాల సిబ్బందితో మాట్లాడుతున్న డిజిపి

27 నుండి ఆర్‌విఆర్ జెసిలో జాతీయ స్థాయి హ్యాకథాన్

ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు

పోలీసింగ్, ప్రజాసేవలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను అన్వేషించటం లక్ష్యంగా ఏపీ పోలీసు శాఖ ఈనెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఎఐ హ్యాకథాన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్‌విఆర్ జెసి హోస్టింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తుంది. మంగళవారం రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా కళాశాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. పోలీసు అధికారులు, ఐటి రంగ నిపుణులు, కళాశాల సిబ్బందితో సమీక్షించి, ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయటం కోసం పోలీసు శాఖ అధికారులు, ఐటి రంగ నిపుణులతో సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు.

గుంటూరు పోస్టాఫీసు పాస్ట్‌పోర్ట్ సేవా కేంద్రానికి జాతీయస్థాయి అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

అవార్డు అందుకుంటున్న చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్, గుంటూరు డివిజన్ సూపరింటెండెంట్

స్థానిక చంద్రమౌళి నగర్ పోస్టాఫీసు ప్రాంగణంలోని పనిచేస్తున్న పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రం విజయ వాడ ఆర్‌పిఒ పరిధిలో 2024-25 సంవత్సరంలో అత్యుత్తమ ప్రదర్శనకు, పౌర కేంద్రీకృత ధృక్పదంతో 'ఉత్తమ సేవా అవార్డు'కు ఎంపికైనట్లు గుంటూరు పోస్టల్ డివిజన్ సూపరింటెం డెంట్ యు.యల్లమందయ్య తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న 450 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు గుంటూరు కేంద్రానికి జాతీయ స్థాయిలో అవార్డు లభించటం విశేషమన్నారు. ఈ సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విదేశీ వ్యవహారా శాఖ సహాయ మంత్రి చేతులమీదుగా ఎపి సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డిఎస్‌విఆర్ మూర్తి, గుంటూరు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ యల్లమందయ్య, తపాలా శాఖ తరపున అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో విశేష సేవలు అందించిన కె.అంజనికుమార్, పి.కరిముల్లాఖాన్, వై.రేవతి, టి.గోపికి చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ అభినందనలు తెలిపారు.

రేపు గుంటూరుకు సిఎం చంద్రబాబు నాయుడు

పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈనెల 26న గుంటూరు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను మేయర్ కోవెలమూడి రవీంద్ర రింగురోడ్డు, విద్యానగర్ ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. నగరపాలక సంస్థ నుండి పారిశుధ్యం, అనధికార హోర్డింగ్‌లు లేకుండా చూడాలన్నారు. పర్యటనలో జిఎంసి డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, సెక్రెటరీ టి.శ్రీనివాసరావు, యస్‌ఈ నాగమల్లేశ్వరరావు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈనెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గుంటూరు నగరంలో పర్యటించనున్నారు. సిఎం పర్యటించే మార్గాల్లో గుంటూరు నగరపాలక సంస్థ, పోలీస్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఇన్నర్ రింగ్‌రోడ్‌లోని శ్రీకన్వెన్షన్ నుండి జేకేసి కాలేజి రోడ్ మీదుగా, గుజ్జనగుండ్ల సెంటర్, రింగ్‌రోడ్, విద్యానగర్ మెయిన్ రోడ్ వరకు ఏఎస్పీ రమణ మూర్తి, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్‌లతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరంలో చేపట్టే ర్యాలీ, సభా కార్యక్రమాల్లో సిఎం పాల్గొంటారన్నారు. సభ జరిగే ప్రాంతాలు, సిఎం ప్రయాణించే మార్గాల్లో జిఎంసి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న నగర కమిషనర్

ఇరాన్‌పై అమెరికా దాడిని ఖండిస్తూ నిరసన

ప్రజాశక్తి - పెదకాకాని

ఇరాన్‌పై అమెరికా బాంబు దాడులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పెదకాకాని సుందరయ్యనగర్‌లో నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి అధ్యక్షతన నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతు అంతర్జాతీయ ఉద్రిక్తతలను మరింత పెంచడమే కాకుండా పశ్చిమ ఆసియా అస్థిరతకు దారి తీసే విధంగా అమెరికా సైనిక చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఒకవైపు ఇరాన్‌తో దౌత్య చర్చలు జరిపేందుకు సమయం ఇస్తున్నామని ప్రకటించిన ట్రంప్ ఏకపక్షంగా దాడులు చేయిస్తున్నాడని, పచ్చిమాసియాపై పెత్తనం కోసమే అమెరికా ఈ దుర్మార్గపు దాడులు చేస్తోందని విమర్శించారు. ప్రపంచంలో పెట్టుబడి దారి వ్యవస్థ ప్రభావంతో అమెరికా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని ఈ సంక్షోభం నుండి బయటపడేందుకు ఇరాన్ పై యుద్ధానికి పాల్పడటం, పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పాల స్తీనా పై ఇజ్రాయిల్ దాడికి ప్రత్యక్షంగా అమెరికా సహకరిస్తుందని ఇప్పటికే పాలస్తీనీయులు 52 వేల మందికి పైగా మరణించారన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా యుద్ధోన్మాద చర్యలను ఖండించాలన్నారు. ఇరాన్ పై అమెరికా యుద్ధం వల్ల ప్రపంచ దేశాలలో చమురు సంక్షోభం వస్తుందని, ఆ ప్రభావం భారత్ పైన ఇతర దేశాలపై కూడా పడుతుం దని వెంటనే యుద్ధాన్ని ఆపాలని కోరారు. శివాజీ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద పోకడలను ఖండించాలని, అమెరికా తన దేశంలో ఉన్న ఆయుధాలను అమ్ముకునేందుకే యుద్ధాలను ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.సాంబయ్య, వెంకటేశ్వర్లు, బాజమ్మ, కె.నాంచారమ్మ, ఎస్.కె.మీరా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు

నిరసనలో మాట్లాడుతున్న పాశం రామారావు

రిలీవర్‌లను సర్దుబాటు చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

క్లస్టర్ పూల్‌లో ఉన్న టీచర్లనుగానీ, ఎంటిఎస్ టీచర్లనుగానీ రిలీవర్లుగా ఏర్పాటు చేసి, బదిలీ అయ్యి రిలీవర్ లేక ఆగిపోయిన టీచర్లను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్ రావు, ఎం.కళాధర్ కోరారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి. రేణుకకు యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియలో వివిధ కేటగిరీలకు చెందిన 5147 మంది టీచర్లు కొత్త స్థానాలకు బదిలీ అయ్యారని, కానీ చాలా మంది టీచర్లు రిలీవర్ రాక తిరిగి వెనకకు వెళ్లి పాత స్థానాలలో పనిచేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఒక టీచర్ రిలీవర్ లేక ఆగిపోవడం వల్ల అతనితో లింక్ అయిఉన్న అనేకమంది టీచర్లు తిరిగి అదే స్థానంలో కొనసాగాల్సి వస్తుందన్నారు. జిల్లాలో ఎంటిఎస్ టీచర్లనుగానీ, సర్‌ప్లస్‌లో ఉన్న టీచర్లను గానీ రిలీవర్‌గా కొద్దిమందిని సర్దుబాటు చేస్తే జిల్లావ్యాప్తంగా బదిలీ అయిన అందరూ కొత్త స్థానాల్లో పనిచేసే వీలు ఉంటుందని అన్నారు. అలాగే రీ అపార్షన్ వలన పాఠశాలల్లో మారిన క్యాడర్ స్ట్రెంత్ అప్ టూ డేట్ చేసి బదిలీ అయిన టీచర్లకు కొత్త స్థానాలలో జీతాల సమస్య లేకుండా చూడాలని, ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరిన పిల్లల పేర్లు ప్రైవేటు యాజమాన్యం డ్రాప్ బాక్స్‌లో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు కె.సాంబశివరావు, ఎం.గోవిందు, బెల్లంకొండ ప్రసాదు, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనలక్ష్మి, ప్రసన్న పాల్గొన్నారు.

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు